రజతోత్సవ ఇన్‌చార్జీగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి

కంటోన్మెంట్/బొల్లారం: ఈ నెల 27న వరంగల్ లో జరిగే సభను విజయవంతం చేసేందుకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్చార్జిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి బాధ్యతలు అప్పగిస్తూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. శనివారం పార్టీ నేతలతో ఎంఎల్ఏ సమావేశం అయ్యారు. ఈ నెల 27న వరంగల్ లో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలకు వేలాదిగా కంటోన్మెంట్ నుంచి తరలి వెళ్లే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని నేతలకు మర్రి రాజశేఖర్‌రెడ్డి సూచించారు. పార్టీ పునర్ వైభవానికి అధికార పార్టీ వైఫల్యాలను ఎండగట్టే విధంగా సభ జరుగునున్నట్లు వివరించారు. కంటోన్మెంట్‌లో బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి సభను విజయవంతం చేసే విధంగా ముందుకు సాగాలని పిలుపు ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 హామీలను అమలు చేయడంలో విఫలమయిందని మర్రి రాజశేఖర్‌రెడ్డి విమర్శించారు. ఈ నెల 27న జరుగనున్న రజతోత్సవ సభకు 5వేలకు తగ్గకుండా ప్రజలను తరలించాలని నేతలకు దిశా నిర్దేశం చేశారు.

ఆకట్టుకున్న నృత్యోత్సవం

ముషీరాబాద్, ఏప్రిల్ 5: జోశ్యుల మ్యూజికల్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో నృత్య ఉత్సవాలు చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో శనివారం ఘనంగా జరిగాయి. కుమారి అలేఖ్య గోవింద్, యశ్విత నృత్యం పలువురిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జోశ్యుల రామకృష్ణశర్మ, గాయని గరిమెళ్ళ సీత, గాయని భారతి పాల్గొని నృత్యకారులకు జ్ఞాపక అందచేశారు.

జగ్జీవన్‌రామ్ గొప్ప పరిపాలనాదక్షుడు

- జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యేలు
- జగ్జీవన్‌రామ్ సేవలను కొనియాడిన నేతలు

ఉస్మానియా యూనివర్సిటీలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థి నాయకులు

డాక్టర్ అంబేద్కర్, డాక్టర్ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, నాయకులు

సికింద్రాబాద్/కంటోన్మెంట్/సనత్‌నగర్/ముషీరాబాద్, ఏప్రిల్ 5: డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ గొప్ప పరిపాలన దక్షుడు, సంఘ సంస్కర్త అని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా బన్సీలాల్‌పేట డివిజన్ ఐడీహెచ్‌కాలనీలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతిలో పాల్గొని జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేషన్‌రాజు, నాయకులు గజ్జెల శ్రీనివాస్, దక్షిణామూర్తి, శివ, వినోద్, సురేష్, మల్లేష్, ప్రదీప్, శ్రీను పాల్గొన్నారు. జబ్బార్ కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు. కార్పొరేటర్ హేమలత, నిర్వహకులు సుదర్శన్ బాబు, మహేందర్, ప్రేమ్, మహేందర్, అశోక్, గోవర్ధన్ పాల్గొన్నారు.

దళిత చైతన్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి నవీన్‌కుమార్ నగరంలో పలు చోట్ల కార్యక్రమం నిర్వహించారు. ఎర్ర జ్యోతి, లలిత, విజయలక్ష్మి, శ్వేత, సంగీత, ప్రవళిక, మనీష్, మనోజ్ ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

– గొప్ప పాలనాదక్షుడు బాబు జగ్జీవన్‌రామ్ అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఆయన జయంతిని పురస్కరించుకొని కవాడిగూడ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహతో కలిసి బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు వల్లాల శ్యామ్‌యాదవ్, నాయకులు రామ్‌చందర్, రాజశేకర్, ముచ్చకుర్తి ప్రభాకర్, చిత్రాల నగర్ శ్రీహరి, వల్లాల రవి, మధు, సంతోస్, హరీష్, శివలాల్, విఠల్, వేణు పాల్గొన్నారు.

అడిక్‌మెట్ డివిజన్ నాగమయ్యకుంటలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ నివాళులర్పించారు బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహా, సురేందర్, బి శ్రీనివాస్ రెడ్డి , మాధవ్, జ్ఞాని, నాగేష్, సాయిలు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

– బేగంపేట డివిజన్ పాటిగడ్డలో ఎన్‌బీటీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని పాల్గొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు శ్రీహరి, శేఖర్, ఆరీఫ్, నిర్వహకులు మత్స్యగిరి, బస్వప్ప, నారాయణ, రాములు, నరేష్, సాయి పాల్గొన్నారు.

– రాంగోపాల్‌పేట మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణశ్రీనివాస్‌గౌడ్ విక్టోరియా రాణిగంజ్ అంబేద్కర్‌నగర్ ప్రాంగణంలో బస్తీవాసులు ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో శివకుమార్, అర్జున్, మల్లేష్, కిరణ్, రామచందర్, బాలు, దేవరాజ్, గణేష్, సాగర్, దత్త, జనార్దన్, వినయ్‌కుమార్, కిషోర్, అభిషేక్ పాల్గొన్నారు.

– అడ్డగుట్ట బాబు జగ్జీవన్‌రామ్ కమ్యూనిటీ హాల్లో జరిగిన వేడుకల్లో కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

– చిక్కడపల్లిలోని హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఎమ్మెస్ఎఫ్ ఓయూ అధ్యక్షుడు మంద రాజు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్, రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎంఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి డాక్టర్ పల్లెర్ల సుధాకర్, తెలంగాణ స్టూడెంట్ పొలిటికల్ జాక్ ఫౌండర్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ, డీబీఎస్ఏ రాష్ట్ర కో ఆర్డినేటర్ జంగిలి దర్శన్, జార్జి రెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమంత్, ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేదాంత్ మౌర్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వీరపాకుల పరుశురాం, పుల్లయ్య, జన్నపాల మహేష్, రాజీవ్ ప్రదీప్, కోల హరీష్, కనకపూడి మహేంద్ర, పవన్, చెరుకుపల్లి అనిల్, పాపగంటి మహేష్, చాపల అజయ్, ప్రశాంత్,రేపల్లె రమేష్, శ్రీశైలం, గుండెల్లి సురేష్, నిఖిల్, నకిరేకంటి సతీష్, రవి పాల్గొన్నారు.

– పార్సిగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ వేడుకలు ఎంఎస్పీ హైదరాబాద్ అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్, ఎంఎస్పీ నాయకులు నందరం సీతారాం, చెండేటి వేణుగోపాల్, తుమ్మల శివప్రసాద్, సత్యనారాయణ, రఘు, ఎడ్లరుద్రి, దేవేందర్, హోలీయ దాసరి, రావుల యాదగిరి, బొల్లం శ్రీనివాస్, బలుగుల మహేష్, కొప్పుల సాయికుమార్, పాల్గొన్నారు.

సమృద్ధి మహిళా మండలి ఆధ్వర్యంలో మెట్టుగూడలో ఘనంగా నివాళులర్పించారు. తేళ్ల శ్రవణ్‌కుమార్, మండల అధ్యక్షురాలు శ్యామల రమణి, ప్రతినిధులు సుమిత్ర, శ్రీలత, రూత్ కేర్, అనురాధ, రేణుక పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసేషియన్ ఆధ్వర్యంలో సీతాఫల్ మండి అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ హేమ పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అసోసేషియన్ అధ్యక్షుడు గలిగపోవుల చంద్రశేఖర్, విద్యాసాగర్, ప్రసాద్, చలపతి, భాస్కర్, కరాటే రాజు, సుందర్, శైలెందర్, లలిత, లక్ష్మి పాల్గొన్నారు.

సికింద్రాబాద్ దళిత సంఘం అధ్యక్షుడు జి.రవిశంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సందీప్‌రాజ్, చిలకలగూడ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లను ఉచితంగా పంపిణీ చేశారు.

పికెట్ చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేషన్ మాజీ చైర్మన్ మన్నె క్రిషాంక్, గజ్జెల నాగేష్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ శ్రీనివాస్ నివాలర్పించారు. బీఆర్ఎస్ నాయకులు శత్రు, నల్లరాజు, డి.శేఖర్, సాయి, రోషన్, జోడి బ్రదర్స్, ఝాన్సీ పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గరికపోగుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బీదల బస్తీ మైదానం నుంచి ర్యాలీ నిర్వహించారు. గడ్డం ప్రసాద్, కృష్ణ, వల్లారపు శ్రీనివాస్‌కుమార్, జామ అనిల్‌కుమార్, భాస్కర్‌గిరి, నవీన్, రవి, లలిత, సరోజ, ఎర్ర జ్యోతి, పోతారం శ్రీనివాస్, మంద వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ అరుంధతి నగర్‌బస్తీలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జైసింహతో కలిసి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులు రాకేష్ కుమార్, ముచ్చకుర్తి ప్రభాకర్, ముఠా నరేష్,, రవిశంకర్‌గుప్తా, రాజ్‌కుమార్, జీవైగిరి, చందు, కిరణ్ పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గోపాల్, జయసింహ తదితరులు

భోలక్‌పూర్ డివిజన్ రంగానగర్‌లో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎంఎన్ శ్రీనివాసరావు, నేతలు

బొల్లారం ఆదర్శనగర్‌లో డాక్టర్ అంబేద్కర్, డాక్టర్ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నివేదిత సాయన్న, ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

పికెట్ చౌరస్తాలో నివాళులర్పించిన అనంతరం మన్నె క్రిశాంక్, ఆనంద్ తదితరులు

జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నేత గజ్జెల నాగేష్

శ్రీరామ నవమి వేడుకలు ప్రారంభం



స్వామివారి మంగళ స్నానాలకు కలశాలను తీసుకువస్తున్న కార్పొరేటర్ లక్ష్మి దంపతులు

అమీర్‌పేట్, ఏప్రిల్ 5: సనత్‌నగర్ హనుమాన్ ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేడుకల్లో భాగంగా తొలి రోజున ఆలయంలో మహిళా భక్తులు సంప్రదాయం ప్రకారం పసుపు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సీతారాముల వారికి మహిళలు కొట్టిన పసుపుతో కూడిన 108 కళాశాలతో మంగళ స్నానాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ కార్పొరేటర్ దంపతులు కొలను లక్ష్మి బాల్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ ఈవో సత్యనారాయణ నాయుడు, ఆలయ ముఖ్య అర్చకులు పరాశరం రవీంద్ర చార్యులు పాల్గొన్నారు.

విజయలక్ష్మికి జీవన సాఫల్య పురస్కారం

పద్మశ్రీకి పురస్కారం అందజేస్తున్న పద్మశ్రీ శోభరాజ్, హైమావతి

ముషీరాబాద్, ఏప్రిల్ 5: చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో డాక్టర్ పులిగడ్డ విజయలక్ష్మికి జీవన సాఫల్య పురస్కారం ప్రదానోత్సవం జరిగింది. కుమారి ఋగ్వేదం పద్మశ్రీ చే రాగావధానిగా ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డు సొంత చేర్చుకున్నారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పద్మశ్రీ శోభరాజ్ పాల్గొని పులిగడ్డ విజయలక్ష్మి కి జీవన సాఫల్య పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో ముక్తేవి భారతి, హైమావతి భీమన్న, వేదాల శశికళ స్వామి, కలగా కృష్ణమోహన్, చిమ్మపూడి శ్రీరామ మూర్తి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పద్య వైభవం సంకలనం ఆవిష్కరణ

సంకలనం ఆవిష్కరిస్తున్న ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, గౌరీశంకర్ తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 5: పద్య సారస్వత పీఠం ఆధ్వర్యంలో అవుసుల భానుప్రకాశ్ సంపాదకత్వంలో వెలువరించిన 'పద్య వైభవం' సంకలన ఆవిష్కరణోత్సవం శనివారం అశోక్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి హాజరై మాట్లాడారు. ఆధునిక కాలంలో పద్యాన్ని ఆదరించవలసిన అవసరం ఉందని, పద్యాన్ని బ్రతికిస్తేనే తెలుగు భాష సజీవంగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆచార్య టి.గౌరీశంకర్ మాట్లాడుతూ పద్యసారస్వత పీఠం ద్వారా పద్యవైభవం సంకలనం ఒక విశిష్టమైనదని అన్నారు. అవుసుల భానుప్రకాశ్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో వి.మృత్యుంజయశర్మ, రంగాచారి, ఎం.దత్తాత్రేయశర్మ, సి.విజయకుమార్ అతిథులుగా తదితరులు పాల్గొన్నారు

ఒకే కుటుంబంలో ఆరుగురు అదృశ్యం

బొల్లారం, ఏప్రిల్ 5: ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు అదృశ్యమైన సంఘటన బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం న్యూబోయిన్‌పల్లి ఏడుగుళ్లు సమీపంలో ఉండే మహేష్, ఉమ దంపతులు ముగ్గురు పిల్లలతో పాటు బంధువు సంధ్యతో కలిసి ఉంటున్నారు. మహేష్ బోయిన్‌పల్లిలో నీటి సరఫరా కేంద్రంలో ఆపరేటర్. దంపతులు ముగ్గురు పిల్లలతోపాటు సంధ్యను కూడా బయటకు తీసుకెళ్లినట్లు గుర్తించారు. ఆరుగురు బయటికి వెళ్లినట్లు ఇంటి యజమాని ఫిర్యాదు చేసిన వ్యక్తికి చెప్పినట్లు పేర్కొన్నారు. ఒకేసారి ఆరుగురు ఇంటి నుండి ఆటో బుక్ చేసుకుని ఇమ్లీబన్ బస్టాండ్‌కు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడి నుండి ఆరుగురు కుటుంబ సభ్యులు ఎటువైపు వెళ్లారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఉమ సోదరుడు భిక్షపతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

బోయిగూడలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

బోయిగూడలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బన్సీలాల్ పేట్, ఏప్రిల్ 5: బోయిగూడలోని గొల్ల కొమరయ్య కాలనీ వెల్ఫేర్, డెవలప్ మెంట్ కమిటీ, మణికంఠ బ్రదర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. పేదల కోసం బస్తీలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్, భారత్ వికాస్ పరిషత్ ప్రతినిధులను ఆయన అభినందించారు. శిబిరానికి హాజరైన 200 మందికి పలు పరీక్షలు చేసిన అనంతరం ఉచితంగా మందులను అందజేసి, ఆరోగ్య సలహాలను వివరించారు. ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ ఎం.శ్రీనివాస్, బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కె.హేమలత, జనహిత సేవా ట్రస్టు ప్రతినిధులు నరసింహమూర్తి, వెంకటనారాయణ, నర్సింగ్‌రావు, భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షుడు నాగశేఖర్‌గుప్తా, ప్రతినిధులు రఘు సతీష్, బాలభారతి, జీహెచ్ఎంసీ ఏఎంసీ దయానంద్, గొల్ల కొమరయ్య కాలనీ అధ్యక్షుడు కేఎం కృష్ణ, కార్యదర్శి నర్సింగ్‌రావు, మణికంఠ బ్రదర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వినోద్, మనీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వివాహ పరిచయ వేదిక ఆహ్వానం

చిక్కడపల్లి, ఏప్రిల్ 5: జియో వివాహ పరిచయ వేదిక ద్వారా అన్ని కులాల వారి కి ఉచితంగా వివాహాలు కుదుర్చుతున్నట్లు ఆ సంస్థ సీఈఓ అబ్రహం తెలిపా రు. యాభైవేలకు పైగా ప్రొఫైల్స్ మూడు వందలకు పైగా అసోసేయాట్స్తో వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. ప్రతి శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఆదివారం మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉండునట్లు తెలిపారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ జియో మ్యాట్రీ మోనిడాట్ కామ్‌లో ప్రొఫైల్ పంపించవచ్చని. మరిన్ని వివరాలకు 88850 73555 ,88854 28555 లో సంప్రదించాలి.

యువ వికాస పథకంపై అధికారుల సమావేశం

బేగంపేట్ ఏప్రిల్ 5: రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి సికింద్రాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పాండు నాయక్ ఆధ్వర్యంలో వివిధ విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ రజని, జీహెచ్ఎంసీ యూసిడి విభాగం ప్రాజెక్ట్ ఆఫీసర్ నీరజ దేవి, ఎస్‌బీఐ సెయింట్ జాన్స్ శాఖ మేనేజర్ కృష్ణారెడ్డిలతో పలువురు జీహెచ్ఎంసీ అధికారులతో సమావేశం నిర్వహించారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే వారికి 48గంటల్లోగా జారీ చేస్తున్నామన్నారు. పాండునాయక్ మాట్లాడుతూ బోయగూడా కీస్ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన జీహెచ్ఎంసీ వార్డ్ ఆఫీసులో దరఖాస్తులను స్వీకరిస్తున్నారని, తెలిపారు. ఇతర వివరాలకు 99899 98176లో సంప్రదించాలని అన్నారు. రాంగోపాల్పేట్ డివిజన్ పాత కేఎఫ్‌సీ ఎదురు గల్లీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో జీహెచ్ఎంసీ వార్డ్ ఆఫీస్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారని ఫోన్ 95506 99964, బేగంపేట్ డివిజన్ పాటిగడ్డ మోడల్ మార్కెట్లో జీహెచ్ఎంసీ వార్డ్ ఆఫీసులో దరఖాస్తులు స్వీకరిస్తున్నారని, ఫోన్ 95506 99964, మొండా మార్కెట్ డివిజన్ సికింద్రాబాద్ రేతిఫైల్ బస్‌స్టాప్ ఎదురుగల్లీలో జీహెచ్ఎంసీ వార్డ్ ఆఫీసులో దరఖాస్తులు స్వీకరిస్తున్నారని, ఫోన్ 90009 43222, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు అధికారులు అందుబాటులో ఉండి దరఖాస్తులు స్వీకరిస్తున్నారని తెలిపారు. ఈ పథకం ద్వారా 50వేల రుణం తీసుకున్న వారికి 100శాతం సబ్సిడీ, లక్ష రుణం తీసుకున్న వారికి 90శాతం సబ్సిడీ లభిస్తుందన్నారు. 2 లక్షలలోపు తీసుకున్న వారికి 80శాతం, నాలుగు లక్షలలోపు 70శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. మైనార్టీలు తప్పనిసరిగా కుల ధ్రువీకరణ పత్రంతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని తెలిపారు. కమ్యూనిటీ ఆర్గనైజర్లు నర్సింహ, దయాకర్, యాదయ్యలు పాల్గొన్నారు.

ఉగాది పురస్కారాలు ప్రదానం

పురస్కార గ్రహీతలతో పి.విజయ్‌బాబు, వెంకటరమణశర్మ

ముషీరాబాద్, ఏప్రిల్ 5: కమలాకర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో పలువురు ప్రముఖులకు ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ముఖ్యఅతిథిగా మరుమాముల వెంకటరమణశర్మ, ఏపీ అధికార భాష సంఘం మాజీ అధ్యక్షుడు పి.విజయబాబులు పాల్గొని పురస్కారాలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో రామకృష్ణ, జీఎల్ నరసింహారావు, కృష్ణమూర్తి, మాధవపెద్ది సురేష్, శ్రీనివాసశర్మ, గోపాలకృ, కృష్ణారెడ్డి, కమలాకర భారతి తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ అడిగితే ఎస్ఐపై దాడికి యత్నం

బొల్లారం, ఏప్రిల్ 5: బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుల్లారెడ్డి బంగ్లా సమీపంలో విధులు నిర్వహిస్తున్న బోయిన్‌పల్లి ట్రాఫిక్ ఎస్సై విజయ్‌కాంత్‌పై షోయబ్ అనే వాహనదారుడు దుర్భాషలాడాడు. అనంతరం దాడి చేసేందుకు ప్రయత్నించాడు. వివరాల్లోకి వెళితే బోయిన్‌పల్లి ట్రాఫి క్ పోలీసులు శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో బాపూజీ నగర్ నుండి బోయిన్‌పల్లి క్రాస్ రోడ్ వైపుకు బుల్లెట్ వాహనంపై వెళ్తున్న షోయబ్ ను ట్రాఫిక్ పోలీసులు ఆపారు. వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు అడిగారు. వాహనానికి ఫోకస్ లైట్లు ఉన్నాయని ప్రశ్నించడంతో.. ఆగ్రహానికి గురైన వాహనదారుడు షోయబ్ తన వాహనాన్ని ఆపుతారా బండిపై చేయి తీయు అంటూ పోలీసులపై దుర్భాషలాడాడని ఎస్సై తెలిపారు. వెంటనే పోలీసులు అతన్ని వారించే ప్రయత్నం చేసినప్పటికీ షోయబ్ ఇష్టారీతిగా వ్యవహరించి తమపై దాడి చేసేందుకు యత్నించాడని ఎస్సై అన్నారు. ఈ మేరకు ట్రాఫిక్ ఎస్సై ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యా ప్తు చేపట్టామని బోయిన్‌పల్లి సీఐ లక్ష్మినారాయణ రెడ్డి తెలిపారు.

నోటరీ అడ్వకేట్లకు గెజిటెడ్ హోదా కల్పించాలి

బన్సీలాల్ పేట్, ఏప్రిల్ 5: నోటరీ అడ్వకేట్లకు గెజిటెడ్ ర్యాంక్ హోదా కల్పించాలని తెలంగాణ నోటరీ అడ్వకేట్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంజి యాదగిరి అన్నారు. భోలక్‌పూర్ ఎవర్ గ్రీన్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో శనివారం జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. దస్తావేజుల జిరాక్స్ కాపీల పేజీలపైన నోటరీ అడ్వకేట్ల అటే స్టేషన్ ఉండేటట్టు నిబంధన పెట్టాలని ఆయన కోరారు. రాష్ట్ర స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖలో అధికారికంగా నమోదవుతున్న అడ్వకేట్ నోటరీలకు ఐదేళ్లకోసారి రెన్యువల్ చేయాలన్నారు. సమావేశంలో అసోసియేషన్ సలహాదారుడు బేగ్, ప్రధాన కార్యదర్శి నరసింహ, ఉపాధ్యక్షులు అనిల్‌కుమార్, నరసింహారావు, కోశాధికారి నర్సింగరావు, కార్యదర్శి మురళీధర్ పాల్గొన్నారు.

జార్జిరెడ్డి అమరత్వ యాదిలో సంస్మరణ సభలు

ఉస్మానియా యూనివర్సిటీ: ఇండియన్ లెజెండరీ లీడర్, యువ మేధావి, ఓయూ అరుణతార జార్జిరెడ్డి అమరత్వ యాదిలో ఈ నెల 5 నుంచి 15వ తేదీ వరకు జార్జిరెడ్డి పీడీఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సంస్మరణ సభలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్.నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మందా సురేష్ తెలిపారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దివంగత విద్యార్థి నేత జార్జిరెడ్డి అమరత్వ స్ఫూర్తితో ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతం కోసం విద్యార్థి లోకం పోరాడాలని పిలుపునిచ్చారు. రాజకీయ ప్రయోజనాల కోసం సిలబస్‌లో భగత్‌సింగ్ లాంటి జాతీయోద్యమ నేతల పేర్లను జాతీయ స్థాయిలో తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జార్జిరెడ్డి సామాజిక వివక్షలు, సాంస్కృతిక ఆధిపత్యాలు రద్దు కావాలని పోరాడారని గుర్తు చేశారు. జార్జిరెడ్డి, జంపాల, అమరవీరుల స్ఫూర్తితో సమానత్వ సమాజ స్థాపనకు, ప్రభుత్వ విద్యా సంస్థల బలోపేతం కోసం విద్యార్థి లోకం పోరాడాలని కోరారు. సంస్మరణ సభలకు ముగింపుగా ఈ నెల